
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


# యశోదారెడ్డి కథల్లో తెలంగాణ మాండలిక భాషా వైశిష్ట్యం


**డా. చవ్వా వెంకటరెడ్డి,** ప్రిన్సిపల్, పి.జి. కళాశాల, గద్వాల


భాష సామాజికం, సమాజంలో ఎలాగైతే వర్గాలు, కులాలు, అంతరాలు, స్థాయిలు ఉన్నట్లే భాషలో కూడా అవి చోటుచేసుకుంటాయి. ఒకరకంగా భాష మనుషుల మధ్య వినిమయ బాంధవ్యాన్ని ఏర్పాటు చేస్తుంది. అయితే సమాజంలో ఆచార సంప్రదాయాలు, నమ్మకాలు, విశ్వాసాలు, పోరాటాలు ఇవి మనుషుల మధ్య భాషను అర్థవంతంగా ఉపయోగంలోకి తెస్తాయి. వేల ఏండ్ల సంవత్సరాల నుండి పాళీ, ప్రాకృత భాషలు తెలుగు భాషలో కలిసిపోయాయి. కొంతకాలం దేవనగర భాష కదంబ హస్తాలలో తెలుగు భాష తన ఉనికిని కోల్పోయింది. ఈ ఒక కోణం అయితే మరి కొంతకాలం ఆంగ్ల ఉర్దూ భాషల విష కౌగిలిలో నలిగి పోరాడి తన ఉనికికి స్వేచ్ఛను తెచ్చుకుంది.

నిజం చెప్పాలంటే ప్రజా సాహిత్యం అనేది ప్రజలకు చేరువైన భాషలో రాయడం వల్ల ప్రజలకు మరింత చేరువవుతుంది. వివరంగా చెప్పాలంటే 'మంది భాష'లో రాయని రచన ప్రజా సాహిత్యం కాలేదు అన్న జయధీర్ తిరుమలరావు వారి మాట సమాజంలో భాషకు, వ్యక్తులకు, వ్యవస్థకు ఉన్న సంబంధాన్ని తెలియజేసింది అనడంలో సందేహ పడనక్కర్లేదు. ఎందుకంటే భాషను వివరణాత్మకం చేయవలసి వస్తే అది మానవ శ్రమనుంచే ఆవిర్భవించిందని సామాజిక శ్రమలో మనుషుల మధ్య భావవ్యక్తీకరణ ఒక అవసరంగా భాషను రూపొందించిందని చెప్పడంలో సందేహం లేదు. కారణాలు పరికిస్తే శ్రమ, భాష రెండూ కూడా మానవులను జంతువుల నుండి వేరుచేసి సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించాయి. అదేవిధంగా సంపదను ఉత్పత్తి చేసి అదుపు చేసే క్రమంలో మానవ సంస్కృతి రూపుదిద్దుకుంది. ఈ సంస్కృతి విస్తృతవ్యాప్తం కావడానికి, మానవ సంబంధాలలో భాగం కావడానికి దోహద పడింది. విశాలమైన సమాజంలో వ్యవహారంలో ఉన్నప్పుడు ఒక సమూహం నుంచి మరొక సమూహానికి అలాగే ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి ఒక కాలం నుంచి మరొక కాలానికి వ్యాప్తి చెందడమే కాక ఆ వ్యాప్తి చెందే నేపథ్యంలో మార్పులకు లోనయింది. ఎందుకంటే మార్పు భాషకు సహజ గుణము అయిన కారణంగా వేగవంతంగా ప్రజా సమూహంలో, సామాజిక నేపథ్యంలో బలమైన స్థితికి చేరువకావడానికి ఈ మార్పు దోహదపడింది. అలాగే మానవ సంబంధాలలో భాష ప్రధానమైన బాధ్యతను నిర్వహించింది. ఒక రకంగా చెప్పాలంటే భాషలో మార్పు లేకపోతే అది బతికి బట్టకట్టలేదు. ఎందుకంటే సామాజిక సాంస్కృతిక జీవితం మార్పు చెందుతున్నప్పుడు భాష కూడా మారుతుంది. మానవ సమాజం నుంచి భాషను వేరుగా

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

చూడలేమని భాషావేత్తలు స్పష్టం చేశారు. రెండు సమూహాల మధ్య ఏర్పడే భాషావైవిధ్యమైన స్థితిగా మాండలికాన్ని చెప్పుకోవచ్చు.

అసలు మాండలికమనే తెలుగు పదానికి ఆంగ్లంలో 'డైలెక్ట్' అన్న పదం సమానార్థకంగా వ్యవహారంలో ఉంది. నిజానికి ఈ పదం కూడా గ్రీకు నుంచి ఇంగ్లీషులోకి వచ్చి చేరింది. గ్రీకు భాషలో మాండలికమంటే ప్రాంతీయ భాషా భేదం. కానీ దాని అర్థ విస్తృతిని ఫ్రెంచి, ఇంగ్లీష్ భాషలు పెంపు చేశాయి. ఏతా, వాతా తేలింది ఏమిటంటే ప్రాంతీయ భేదాలనే కాకుండా సామాజిక వైరుధ్యాల వల్ల ఏర్పడిన భాషా వైరుధ్యాలు కూడా మాండలికంగానే భావించాల్సి వచ్చింది. లోతులకు వెళ్లి చూస్తే మండలం అన్న శబ్దం నుంచి మాండలికం పుట్టింది. మండలం అంటే ఒక ప్రాంతం, నాడు అనే అర్థాలలో చెప్పుకోవచ్చని జి. నాగయ్య తమ తెలుగు సాహిత్య సమీక్ష ప్రథమ భాగంలో వివరణాత్మకం చేశారు. నిజానికి మండలం అంటే దేశానికీ, ప్రాంతానికీ పర్యాయపదాలుగా కూడా చెప్పడం జరిగింది. వ్యావహారిక భాషోద్యమ కాలంలో గిడుగు వారు భాషాభేదాన్ని మాండలీయకం అని వ్యవహరించారు. వేదం వారు కూడా గిడుగు వారిని బలపరిచారు. అదే ఆధునిక కాలంలో సాహిత్యం మాండలిక నేపథ్యంలో వస్తున్న కారణంగా కొందరు ప్రాంతీయ మాడలికం అని కూడా వాడుకున్నారు. భాషా వైవిధ్యాన్ని వర్గం ప్రాంతాల ఆధారంగా కూడా మాండలికమనేవారు లేకపోలేదు. గమనిస్తే ఈ వైవిధ్యం ఉచ్చారణలోనూ వ్యాకరణ నిర్మాణంలోనూ పదాలను ఉన్నదిగా చెప్పబడింది. మాండలికం ప్రత్యేక భాషా గౌరవంగా నిలబడాలంటే భాషాశాస్త్ర దృష్టిలో విలక్షణంగా ఉండాలి. ఈ నేపథ్యంలో గంటి సోమయాజి ప్రధాన భాషా అంతర్గతమైన పరిమిత ప్రదేశాన్ని బట్టి గాని ఉపయోగిస్తున్న వర్గాన్ని బట్టి గాని ఏర్పడి ప్రధాన భాషలో సామీప్యాన్ని నిరూపిస్తూ స్వతంత్రమైన సారసత్వం గాని నాగరికత గాని లేకపోవడం మాండలిక ముఖ్య లక్షణం అని తెలియజేశారు. ***(ఆంధ్ర భాషా వికాసం, 1968, పుట.46.)***

మాండలికాల పరంగా వ్యాప్తమైన సాహిత్యం ప్రధాన భాషా సాహిత్యాలలో ఒక ప్రత్యేకమైన కోణంగా ఉంటుంది. అంతేకాకుండా ప్రామాణిక భాషాసాహిత్యాలకు పారిపోషకంగా ఉంటుంది. తెలుగులో 'వ్యాస' అన్న పదాన్ని మాండలికానికి పర్యాయపదంగా వాడడం కనిపిస్తుంది. అంతేకాకుండా మాండలిక భాషలో ఉన్న పదజాలానికి, వ్యాకరణానికి, ధ్వనులకు సంబంధం కలిగి ఉంటే యాస కేవలం ఉచ్చరణకి పరిమితం అవుతుంది అలాగే కొందరు యాసను అప భాష ప్రయోగంగా తెలియజేశారు. మండలికం స్వయం సంపూర్ణమైతే అప భాష నిర్దిష్ట లక్షణాలకు పరిమితమైనది. ఎందుకంటే యాసకు ధ్వని శాస్త్రం గాని పదనిర్మాణ శాస్త్రంగాని ఉండవు. సంభాషణ శైలిని ఆశ్రయించిన చోట వ్యవహార బలం వల్ల మాండలిక శబ్దాలు కావ్య భాషలోకి వచ్చి చేరాయని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

వాదం కూడా లేకపోలేదు.

ఈ విధంగా పరిశీలించినప్పుడు ప్రాచీన సాహిత్యంలో ఆశువుగా చెప్పిన చోటులలో కూడా మాండలిక శబ్దాలు చోటు చేసుకున్నాయి. ఉదాహరణకు శ్రీనాథుడి కవిత్వంలో మాండలిక పదప్రయోగాలు అధికంగా కనిపిస్తాయి. ఆ తరువాత అంతగా మాండలిక పదాలను ఉపయోగించిన వాడు ధూర్జటి. సామాజిక రుగ్మతలను పరిహసించడానికి మొత్తం సమాజాన్ని నిందించడానికి శతక కవులు ప్రజల భాషను స్వీకరించారు. అయితే మాండలికంలో సాహిత్య సృష్టి ఒక్కసారిగా జరగలేదు. అది ఒక క్రమ పరిణామములో జరిగింది. దానికి సాహిత్య అవసరాలకు కూడా కొంతమేరకు దోహదపడ్డాయి. దీనిపై ఉద్యమాల ప్రభావం కూడా కొంతమేరకు చోటుచేసుకుంది. అంతమాత్రాన మాండలికంలో వచ్చిన సాహిత్యం అంతా ఉద్యమాల కోసమే వచ్చిందని చెప్పడానికి వీలు లేదు. అయితే తమ ప్రాంతంలో ఉన్న భాషాపదాలను వాటి సౌందర్యాన్ని కాపాడుకోవాలని భాషాభిముఖంతో కొందరు తెలంగాణ రచయితలు, రచయిత్రులు పూర్తిగా తెలంగాణ మాండలికంలో కథలు రాశారు. ఇది ఒక కోణం అయితే మరొక కోణంలో మాండలిక సాహిత్యం వివిధ ప్రక్రియలో విస్తృతంగా వస్తున్న నేపథ్యంలో మాండలికంలో కథతో పాటు నాటకం, నవల, కవిత్వం కూడా ప్రజా హృదయాలకు చేరువయ్యాయి.

మాండలికంలో సాహిత్య రచన 1970 ప్రాంతం నుంచి అధికమైంది. అయితే తొలి నాళ్లలో ఈ మాండలిక భాషాసాహిత్యం పట్ల ఎన్నో ఆరోపణలు, అభ్యంతరాలు చోటు చేసుకున్నాయి. చారిత్రక నేపథ్యాన్ని పరిగణలోకి తీసుకొని పరిశీలించినట్లయితే వాడుక భాష ఉద్యమ కాలంలో తెలంగాణ భాషని పండితులు పట్టించుకోలేదు. అయితే కొంత వినూత్న పరిణామాలు చోటుచేసుకున్న ఫలితంగా తెలంగాణ మాండలికాన్ని ప్రత్యేకమైన ప్రాంత భాషాభిమానంతో వికాసవంతం చేసిన ఘనత మాత్రం పోరంకి దక్షిణామూర్తి. వీరు తెలంగాణ, రాయల సమస్యలు ప్రాంతాల మాండలిక భాషలో నవలలు రాశారు. అలాగే తెలంగాణలోని బిజినేపల్లి ప్రాంతంలో జన్మించిన పాకాల యశోదారెడ్డి కూడా తెలంగాణ మాండలికంలో 'మావూరి ముచ్చట్ల'ను ప్రత్యేక కథనంగా రాసినప్పుడు అన్ని ప్రాంతాల ప్రజలు అభిమానంతో ఆదరించారు. ఒకరకంగా తెలంగాణ పరంగా చెప్పాలంటే ఈ ప్రాంత మాండలికంలో అత్యధికంగా కథలు రాసిన ఘనత ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ ఆచార్యులైన యశోదారెడ్డి గారికి దక్కుతుంది.

యశోదారెడ్డి తెలంగాణ మాండలికంలో అపురూపమైన పద ప్రయోగాలు కాలగర్భంలో కలిసిపోకుండా గ్రామీణ జన వ్యవహారంలో మిగిలి ఉన్న వాటిని కాపాడాలని తాపత్రయంతో కథారచనకు ఉపక్రమించారు. గమనిస్తే ఈ విషయం మన ఊరి ముచ్చట్లు గ్రంథంలో ముందు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

మాటలో వివరించారు. వీరి కథలకు అందులో ఉన్న తెలంగాణ మాండలికానికి సాహిత్య లోకంలో విస్తృత ప్రచారం లభించింది. భాషావేత్తలు పండితులు, వీరి కథలనీ విశేషంగా ఆదరించారు. వీరి కథల ద్వారా తెలంగాణ మాండలిక సౌందర్యం మిగిలిన ప్రాంతాల వారికి ఆశ్చర్యం కలిగించింది. అంతేకాకుండా మరుగునపడ్డ అనేక ప్రాచీన పద ప్రయోగాలు నలుగురికి తెలియజేశాయి. వీరి కథలు ఆర్థిక రాజకీయ రంగాల్లోనే కాక భాషా సాంస్కృతిక రంగాల్లో కూడా తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ ఉద్యమిచ్చిన తరువాత వీరి కథలు వెలుగు చూశాయి.

ఇక పాకాల యశోదారెడ్డి తెలంగాణ మాండలికానికి సాహిత్య గౌరవ స్థానాన్ని అందించిన ప్రముఖ రచయిత్రి. తెలంగాణ గ్రామీణ జీవితం, సంస్కృతి, ఆచారాలు, ప్రజల మాట తీరు, స్త్రీల జీవన అనుభవాలు అన్నింటిని అచ్చమైన తెలంగాణ భాషలో చిత్రించడం వారి కథల ప్రధాన విశిష్టత. వీరు 100కు పైగా కథలు రాసినా వాటిలో అవే కథలు 3 కథా సంపుటాలుగా వెలువడ్డాయి. తెలంగాణ మాండలికంలో 'మా ఊరు ముచ్చట్లు' కథా సంపుటం 1973లో వెలువడింది. ఇది అనేక గ్రామాల కథల సమాహారము. 1920-1940 మధ్యకాలంలో తెలంగాణ గ్రామీణ జీవితాన్ని ఈ కథలు ప్రతిబింబిస్తాయి. అలాగే మరో కథా సంపుటి 'ఎచ్చమ్మ కథలు'. ఇది 1999లో వెలుగుచూశాయి. ప్రధానంగా ఇందులోని కథలు 1950-1970 మధ్యకాలంలో తెలంగాణ సంస్కృతి కుటుంబ జీవితం స్త్రీల అనుభవాలు గ్రామీణ విలువలను యశోదా రెడ్డి ఈ కథలో చిత్రించారు. ప్రధానంగా కథా సంపుటి తెలంగాణ వ్యాసకు సహజత్వాన్ని అందించిన కథ సంపుటిగా గుర్తింపు పొందింది. మూడవ కథ సంపుటి ధర్మశాల. ఇది 2000 సంవత్సరంలో వెలుగు చూసింది ఇందులోని కథలు ఆధునిక తెలంగాణ సమాజంలో చోటుచేసుకున్న మార్పులను తెలియజేస్తాయి. అంతేకాక గ్రామీణ జీవితం నుండి పట్టణ జీవితంవైపు జరిగిన పరిణామాలను ఈ కథలు తెలియజేశాయి.

ఇక కథల ప్రత్యేకతలు గమనిస్తే, వీరి కథలన్నింటిలో అచ్చమైన తెలంగాణ మాడలికంతో పాటు జానపద సాంస్కృతి సాంప్రదాయాలు చిత్రణయ్యాయి. వాటితో పాటు గ్రామీణ మహిళల జీవితం కూడా తెలియజేయబడింది. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని వీరి కథలను పరిశీలించినప్పుడు సామెతలు, పలుకుబడులు స్థానిక నుడికారాల వినియోగం సహజమైన సంభాషణలు హాస్యం అన్నీ కూడా కలగలిపి ఉండటం ప్రత్యేకతగా యశోదారెడ్డి రాసిన కథా సంపుటంలో కనిపించే మాండలిక పదాలు కేవలం భాషకే పరిమితం కాకుండా గ్రామీణ సంస్కృతిలోని మానవ సంబంధాలు, వ్యవసాయ జీవితం, కుటుంబ బంధాలు ఇవన్నీ కూడా కథకు సజీవసత్యాన్ని కల్పించే విధంగా కలిపిస్తాయి. 'కోడలమ్మ యాతలు' కథను పరిశీలించినట్లయితే కథలో తెలంగాణ గ్రామీణ సమాజంలో ప్రధానంగా కుటుంబ సంబంధాలను ప్రత్యేకంగా తెలియజేశారు. అంతేకాకుండా

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఈ కథలు అత్తగా పళ్ళ మధ్య సంభాషణను సహజమైన తెలంగాణ మాండలికంలో కనిపిస్తాయి. నిజానికి కథ పేరు గమనిస్తే 'కోడలమ్మ యాతలు' అనే కథ పేరులోనే ఉత్తర భాగంలో కనిపించే 'యాతలు' అనే పదం కష్టాలకు ప్రతీకగా తెలియజేసినట్లు గానూ మరొక కోణంలో గ్రామీణ స్త్రీల నోట నిత్య వ్యవహార మాండలికంగానూ రచయిత్రి తాను కథ లోపల ఏమీ చెప్పబోతున్నారు పాఠకులకు గమన సూచకంగా తెలియజేసినట్లు ఈ మాండలిక పదం కష్టమయింది. ఈ పదాన్ని ఆంధ్ర ప్రాంతంలో యాతనలు అనే పదంగా ప్రచారంలో ఉంది. నిజానికి యాతనలు అన్న యాతలు అన్న వ్యథలు అన్న ఇవన్నీ ఒక రకంగా గ్రామ్య పదాలు గానే వ్యవకరణ కర్తలు తెలియజేసినట్లు కూడా భావించవచ్చు. అలాగే వీరి కథల్లో మాండలిక పదాలుగా కొన్ని విభక్తి ప్రతిరూపకాలు కనిపిస్తాయి. అవి పొంటి, పొట్ట, కాడ, తన రూపాలు కూడా చోటు చేసుకున్నాయి. అదేవిధంగా బద్రె బట్టే మొదలైన పదాలకు ఈ క్రింది రూపాలు కూడా కనిపిస్తాయి. అయితే ఇవి మాండలిక భాషలో వచ్చిన సృజనాత్మక సాహిత్యంలో అధికంగా లభిస్తాయి. ఇలాంటి పదాలను ఆ కూడా యశోదారెడ్డి తమకథల్లో తెలియజేశారు. ఉదాహరణకు 'గొర్రె' అనే పదాన్ని గొర్లు గులురు అని ప్రయోగించడం కూడా కనిపిస్తాయి. అలాగే కులవాచకులపై సంబంధ రూపాన్ని కూడా ఉపయోగించినట్లు గమనించవచ్చు. ఉదాహరణకు ఊరి నుండి అనే పదం నుండి కలిగిన ప్రయోగించడం కూడా కనిపిస్తుంది. గమనిస్తే దీనికి ప్రధాన కారణం వాడకంలోనూ పరిసరాల ప్రభావం వల్లనో మాండలికాల్లో ఈ పరిణామం చోటుచేసుకుంటాయని చెప్పుకోవచ్చు.

నేను ప్రధానంగా యశోదారెడ్డి వారి కథల్లో గమనించిన మాండలిక పదాలను కొన్నింటిని తెలియజేస్తున్నాను. అది, గట్ల (అలా), ఇగ (ఇప్పుడు), పోయిండు (వెళ్ళిపోయాడు), కూసింత (స్వల్పంగా), సల్లగా (మెల్లగా) బిడ్డ (ప్రేమాస్పదమైన సంబోధన) ఇంటికాడ (ఇంటిదగ్గర) బయల (బయట) తిన్రా (తినురా) మొదలైనవి కొన్నింటిని మాత్రమే మాండలిక పదాలుగా ఈ కథలో ఉన్న వాటికి తెలియజేయడం జరిగింది. ప్రధానంగా ఈ కథలు తెలంగాణ మాండలికానికి ప్రత్యేకమైన రూపాలు కనిపిస్తాయి. ఉదాహరణకు చేసిండు, జేసిండు (చకార వర్ణం, జకార వర్ణంగా మారడం. ఇప్పుడు (ఇగ) సంది (నుంచి) కేవలం పై పదాలు మాండలికాలుగానే కాక పాత్రల సహజత్వానికి కుటుంబ జీవనానికి ప్రతిబింబంగా కనిపిస్తాయి.

అలాగే వీరి 'ఎచ్చమ్మ' కథలో రూపాంతరం చెందిన సంస్కృత పదాలు చోటుచేసుకున్నాయి. ఉదాహరణకు నాశనకాలం అనే పదం నాశనగాలంగా రూపాంతరం చెందింది. అంతేకాకుండా ఈ పదంలో 'క' వర్ణం మాండలికపదంగా తెలుగులో 'గ' వర్ణం చేరి 'నాశనగాలంగా' రూపాంతరం చెందింది. అలాగే గౌరవం, గౌరవతగానూ, శ్రమధర్మం శమధర్మంగానూ విషపాతికుడు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:8(1), August 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఇసుపాతికుడుగానూ, అన్యాయం అన్యాయంగానూ రూపాంతరం చెందడం కనిపిస్తుంది. అలాగే క్రియా పదాలు తెలంగాణ మాండలికంలో 'జమ్మి' కథలో ఇలా ఉంటాయి. ఉదాహరణకు ఎంచు, లెక్కబెట్టు, పైసలెంచిండు, సైసు – సహించుగా చోటుచేసుకున్నాయి. ఇక ఇదే కథలో అవ్యయాలు ఇలా చోటుచేసుకున్నాయి. నా మట్టుకు నిజానికి ఈ పదం ప్రత్యేక ప్రయోగంగా నా వరకు అర్థ వ్యవహారంలో ఉంది.

అలాగే వీరి 'జమ్మి' కథ తెలంగాణ గ్రామీణ జీవితాన్ని ప్రకృతిని కుటుంబ విలువలను గ్రామీణ ప్రజల మనస్తత్వాన్ని ప్రతిబింబింపజేస్తుంది. ఈ కథలో జమ్మి చెట్టు కేవలం ఒక వృక్షంగానే కాక గ్రామీణ సంస్కృతి, ఆత్మీయతలు, సంప్రదాయాలు మానవ జీవనానికి ప్రతీకలుగా కనిపిస్తాయి. అంతేకాకుండా ఈ రచయిత్రి తెలంగాణ ప్రజల సహజ సంభాషణ శైలిని, స్థానిక పదజాలాన్ని విస్తృతంగా తెలియజేసింది. ఈ కథలో మాండలిక పదాలు ఇలా ఉన్నాయి. జేసిండు, వచ్చిండు, చానా, ఏందిరా మొదలైనవి కేవలం స్పర్శ మాత్రంగా తీసుకోవడం జరిగింది. అలాగే తెలంగాణ మాండలికానికి చెందిన కొన్ని ప్రత్యేక రూపాలను పరిశీలించినట్లయితే దాదాపుగా క్రియలన్నీ 'డు' మంతంతో ముగియడం కనిపిస్తుంది. జేసిండు, జెప్పిండు, వచ్చిండు యశోదారెడ్డి వస్తువులను స్వీకరించే విషయంలో ఎంత బాధ్యతగా నైపుణ్యాన్ని ప్రదర్శించి కథను రక్తి కట్టించారు. అదేవిధంగా కథలు తెలంగాణ మాండలిక పదజాలాన్ని విస్తృతంగా ప్రయోగించి తరువాతి తరం కథల రచయిత్రులకు, రచయితలకు మార్గదర్శనం చేశారు.

తెలంగాణ మాండలికంలో విస్తృత కథా రచయిత్రిగా తమ కథలన్నింటినీ పూర్తిగా తెలంగాణ మాండలికంలో వ్రాయడమే కాక తెలంగాణ సంస్కృతిని తమ కథల ద్వారా విస్తృతం చేసి తెలంగాణ కథా ప్రపంచంలో యశోదారెడ్డి తమదైన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. తెలంగాణ ప్రాంతం వెనుకబాటుతనాన్ని రాజకీయంగా కాక సాంస్కృతిక నేపథ్యంలో తెలియజేసి తెలంగాణ మాండలికాలను, పదబంధాలను, నుడికారాలను జాతీయాలకు తమ కథల ద్వారా విశ్వవీధిలో నిలిపిన ఘనత తెలంగాణ మాండలిక కథ 'విదుషీమణి'గా శాశ్వత స్థానాన్ని అజరామరమైన కీర్తిని తమ సొంతం చేసుకున్న యశోదారెడ్డి ప్రాతఃస్మరణీయురాలు.